31న దీపావళి

సుభాష్‌నగర్, అక్టోబర్ 18 : ఆశ్వయుజ బహుళ చతుర్దశి ఈనెల 30న దీపావళి హారతులు జరుపుకోవాలని, 31న ధనలక్ష్మీ పూజలు, దీపావళి పండుగను చేసుకోవాలని వేద పండితుడు ప్రకాశ్‌శర్మ స్పష్టం చేశారు. నగరంలోని రైల్వేస్టేషన్‌రోడ్‌లో ఉన్న గీతాభవనంలో దీపావళి నిర్ణయ కరపత్రాన్ని శుక్రవారం విడుదల చేసి మాట్లాడారు. ఈ సారి స్వాతి నక్షత్రంతో కూడుకున్న దీపావళి పండుగ ఉన్నందున కొత్త నోములు, కొత్త అల్లుళ్లు దీపావళి పండుగకు రావొచ్చని తెలిపారు. నవంబర్ 1న కేదారేశ్వర వ్రతాలను చేసుకోవాలని సూచించారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్పులను విడుదల చేయాలి

డిచ్‌పల్లి, అక్టోబర్ 18 : పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్పులను రాష్ట్రప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ జాతీయ కార్యవర్గసభ్యుడు అన్నారు. టీయూలో శుక్రవారం విలేకరుతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్నా పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ పూర్తి చేసిన వేల మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు అందకుండా పోతున్నాయని అన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ కార్యదర్శి అమృతాచారి, యూనివర్సిటీ జాయింట్ సెక్రటరీలు అజయ్, లెనిన్, నాయకులు శ్రీకాంత్, శేఖర్, తరుణ్ పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించాలి

సిరికొండ/ ఇందల్వాయి అక్టోబర్ 18 : దోమలు ప్రబలకుండా పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని మండల వైద్యాధికారి అరవింద్ సూచించారు. సిరికొండ మండలం కొండాపూర్ గ్రామంలో ఇద్దరికి డెంగ్యూ పాజిటివ్ రావడంతో శుక్రవారం వారి ఇండ్ల పరిసరాల్లో దోమల మందు పిచికారీ చేయించారు. ఆయన వెంట జీపీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు. ఇందల్వాయి మండలంలోని నల్లవెల్లి, సిర్నాపల్లి గ్రామాల్లో ఆరోగ్య అధికారి శంకర్ దోమల మందు పిచికారీ చేయించారు. జ్వరం బారినపడిన వారు వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఆయన వెంట ఆరోగ్య సిబ్బంది సంతోషి, విజయ, కావ్య, దీపిక, సంధ్య ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

చందూర్ (మోస్రా) అక్టోబర్ 18 : మోస్రా మండలంలోని గోపూర్ గ్రామాలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. క్వింటాలు ఏ-గ్రేడ్ రకానికి రూ.2,320, బీ - గ్రేడ్ రకానికి రూ. 2,300 అందజేస్తున్నామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏఎంసీ చైర్మన్ సురేశ్‌బాబా, వైస్ చైర్మన్ లక్ష్మణ్, డైరెక్టర్లు సుధాకర్ రావు, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర డీజీపీ సూచనల మేరకు పోలీస్ అమరవీరుల కుటుంబసభ్యులను సీపీ కల్మేశ్వర్ శుక్రవారం పరామర్శించారు. పోలీస్ సిబ్బంది కుటుంబీకులను కలిసి, అమరుల ఫొటోలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత పోలీసు కుటుంబాలకు అధికారులు అందుబాటులో ఉండి బాగోగులుపర్యవేక్షించాలని సూచించారు. అదనపు డీసీపీ కోటేశ్వర రావు, ఎన్ఐబీ ఇన్‌స్పెక్టర్ సత్యప్రసాద్, నగర సీఐ శ్రీనివాస్‌రాజ్, పోలీస్ సంఘం అధ్యక్షుడు షకీల్‌పాషా, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

వినాయక్‌నగర్, అక్టోబర్ 18

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist. Nizamabad** agreed to accord Loan to **Sadhu Aravind** S/o S.Narayan Swamy, Aged 50 Yrs, Occ:Business, R/o.H.No.10-9-434, Varni Road, Sai Nagar Colony, Road No.2, Nizamabad (Borrower/Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within (**5)days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

SCHEDULE OF THE PROPERTY

The existing RCC roofed house with Open Place, bearing Municipal No.10-9-434, situated in Ward No.10, Block No.9 at Varni Road, (Sai Nagar Colony, Road No.2) Nizamabad with the Municipal Corporation limits of Nizamabad, Regn. Sub Dist and Regn.Dist Nizamabad.

Admeasuring: Total Area 125.00 Sq.Yds or 104.51 Sq. Mtrs, RCC Roofed Plinth area 776.25 Sq.fts.

Bounded by: North: Plot No.20, **South:** Plot No.22, **East:** Neighbors plot, **West:** Road

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad, Cell:9848094409

గ్రూప్ -2, 3 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

వీసీలో టీఎస్‌పీఎస్సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి

కంఠేశ్వర్, అక్టోబర్ 18 : నవంబర్, డిసెంబర్‌లో నిర్వహించనున్న గ్రూప్-2, 3 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని టీఎస్‌పీఎస్సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి ఆదేశించారు. కలెక్టర్లు, పోలీసు అధికారులు, నోడల్ ఆఫీసర్లు, ప్రాంతీయ సమన్వయకర్తలతో హైదరాబాద్ నుంచి ఆయన శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, పరీక్షల నిర్వహణ సమీక్షించారు. నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్-3, డిసెంబర్ 15, 16లో నిర్వహించే గ్రూప్ -2 రాతపరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5.50 లక్షల మంది అభ్యర్థులు హాజరుకానున్న నేపథ్యంలో ఇప్పటినుంచే పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు మాట్లాడుతూ.. మూడు పరీక్షల కోసం జిల్లాలో మొత్తం 72 పరీక్షా కేంద్రాలను గుర్తించామని, ఆర్డీవోలు ఈ కేంద్రాలను సందర్శించి, వసతి సదుపాయాలను పరిశీలించారని వివరించారు. ప్రశ్నాపత్రాలు, ఇతర మెటీరియళ్లను భద్రపర్చేందుకు రెండు స్ట్రాంగ్‌రూంలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని, ఈ నెల 22లోగా స్ట్రాంగ్‌రూమ్‌లకు సంబధించిన వివరాలు, కేంద్రాల వివరాలను సమర్పిస్తామని చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సీపీ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, అదనపు డీసీపీ బస్వారెడ్డి, ప్రాంతీయ సమన్వయకర్తలు రామ్మోహన్‌రావు, సాయిరెడ్డి, కలెక్టరేట్ ఏవో ప్రశాంత్ పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, సీపీ, అధికారులు

ఆహ్వానించి.. అవమానించి..

- ఇచ్చిన సమయానికన్నా ముందే కొనుగోలు కేంద్రం ప్రారంభం
- ఆవేదన వ్యక్తం చేసిన చందూర్ సొసైటీ డైరెక్టర్ మద్దూరి మాధవరెడ్డి

చందూర్, అక్టోబర్ 18 : మండల కేంద్రంలోని సహకార సంఘంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఉదయం 10 గంటలకు హాజరుకావాలని డైరెక్టర్ మద్దూరి మాధవరెడ్డికి పాలకవర్గ సభ్యులు ఆహ్వానం పంపారు. సూచించిన సమయం కన్నా ఐదు నిముషాల ముందు కేంద్రానికి చేరుకోగా అప్పటికే కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారని మాధవరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. తాను కూడా మూడేండ్లు ఇదే సొసైటీకి చైర్మన్‌గా వ్యవహరించానని తెలిపారు. సొసైటీలో 13 మంది డైరెక్టర్లు ఉండగా.. కొందరు డైరెక్టర్లు మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభ కార్యక్రమానికి హాజరయ్యారని తెలిపారు. కొనుగోలు కేంద్రాన్ని హడావుడాగా ఇచ్చిన సమయాని కన్నా ముందే ఎందుకు ప్రారంభించారో అర్థం కాక, అవమానంతో వెనుదిరుగుతున్నానని ఆవేదన వ్యక్తంచేశారు.

నుడా చైర్మన్‌గా నియామకమైన కేశ వేణు హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని శుక్రవారం కలిశారు. రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డితో కలిసి సీఎంను సన్మానించారు.

- కంఠేశ్వర్, అక్టోబర్ 18

మున్సిపల్ సిబ్బందికి మెమోలు జారీ

కంఠేశ్వర్, అక్టోబర్ 18 : నగరపాలక సంస్థ కార్యాలయంలో పని చేసే ఇద్దరు ఉద్యోగులకు కమిషనర్ మకరంద్ మెమోలు జారీ చేశారు. విధుల్లో భాగంగా కార్యాలయానికి శుక్రవారం ఆలస్యంగా రావడంతో టౌన్ ఎస్టాబ్లిష్‌మెంట్ సెక్షన్‌కు చెందిన శ్రీనివాస్‌రెడ్డి, టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఉద్యోగి స్వామికి మెమోలు జారీ చేశారు. సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

స్ప్రే మిషన్ల పంపిణీ

ఖలీల్‌వాడి, అక్టోబర్ 18 : కీటక జనిత వ్యాధుల నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో పవర్ స్ప్రే మిషన్లను డీఎంహెచ్‌వో రాజశ్రీ శుక్రవారం పంపిణీ చేశారు. జిల్లా కేంద్రంలోని పీహెచ్‌డీటీటీ వద్ద 11 మంది యూనిట్ అధికారులకు వీటిని అందజేశారు. డెంగ్యూ ప్రబలకుండా చూడాలని, కీటక జనిత వ్యాధుల బారిన పడకుండా ఫ్రైడే - డ్రైడే నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో కీటక జనత వ్యాధుల నియంత్రణాధికారి డాక్టర్ తుకారాం రాథోడ్‌తో పాటువైద్యారోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

'గొలుసు చోరీ' నిందితుల అరెస్టు

వినాయక్‌నగర్, అక్టోబర్ 18 : జిల్లాకేంద్రంలోని సుభాష్‌నగర్ వద్ద ఉన్న న్యూఎన్జీవోస్ కాలనీలో గురువారం ఇంట్లో ఉన్న వృద్ధుడి నుంచి బంగారు గొలుసును ఎత్తుకెళ్లిన నిందితులను పోలీసులు 24 గంటల వ్యవధిలో అరెస్టు చేశారు. సిద్ధిరాములు అనే వృద్ధుడు ఇంట్లో ఒంటరిగా ఉండడం చూసి, దుండగులు ఆయనపై కత్తితో దాడి చేసి మెడలో ఉన్న రెండు తులాల బంగారు గొలుసును తెంచుకుపోయాడు. బాధిత కుటుంబీకుల ఫిర్యాదు మేరకు త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరాల పుటేజ్‌తోపాటు సాంకేతిక ఆధారాలతో నగర సీఐ శ్రీనివాస్‌రాజ్ పర్యవేక్షణలో దర్యాప్తు చేపట్టి, నిందితులను శుక్రవారం అరెస్టు చేశారు. చైన్ దొంగిలించిన నజీమ్‌తో పాటు అతడికి సహకరించిన ఆటోడ్రైవర్ కరీంను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి చోరీ చేసిన రెండు తులాల బంగారు చైన్ తో పాటు ఒక కత్తి, రెండు సెల్‌ఫోన్ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి, నిందితులను రిమాండ్‌కు తరలించిన్నట్లు పేర్కొన్నారు. కేసును ఛేదించేందుకు సహకరించిన మూడో టౌన్ ఎస్సై మహేశ్‌తో పాటు సిబ్బందిని సీఐ అభినందించారు.

పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదుచేసుకోవాలి

వినాయక్‌నగర్, అక్టోబర్ 18 : పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు చేయించుకోవాలని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్‌మోహన్ కోరారు. బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఓటరు నమోదు దరఖాస్తులను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఆకుల రమేశ్, గొర్రెపాటి మాధవరావు, జగదీశ్వర్‌రావు, నీలకంఠరావు, రాజ్‌కుమార్ సుబేదార్, విక్రమ్‌రెడ్డి, వెంకటేశ్వర్, గడుగు గంగాధర్, డాక్టర్ హరికృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సిలబస్‌ను సకాలంలో పూర్తిచేయాలి

మాట్లాడుతున్న ఇంటర్ విద్యాధికారి రవికుమార్

ఖలీల్‌వాడి, అక్టోబర్ 18 :జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు జరుగుతున్న బోధనపై జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లాకేంద్రంలోని జిల్లా ఇంటర్ కార్యాలయంలో అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లతో మాట్లాడారు. అర్ధ సంవత్సరం పరీక్షల నిర్వహణకు సిలబస్ పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థులు రోజూ కళాశాలకు హాజరయ్యేలా చూడాలన్నారు. ప్రయోగశాలల నిర్వహణ, ఎంసెట్, ఎఫ్‌సెట్ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు.

ఘనంగా ఎల్లమ్మ విగ్రహ ఊరేగింపు

విగ్రహ ఊరేగింపులో పాల్గొన్న గౌడ కులస్తులు

ధర్పల్లి, అక్టోబర్ 18 : మండలకేంద్రంలోని భీమ్‌గల్ రోడ్డులో ఉన్న రేణుకామాత ఎల్లమ్మ ఆలయ ఐదో వార్షికోత్సవాన్ని గౌడ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. గౌడ జోగు కార్యక్రమంలో భాగంగా ఉత్సవ విగ్రహాన్ని గౌడ సంఘం సభ్యులు, మహిళా భక్తుల ఆధ్వర్యంలో డప్పువాయిద్యాల మధ్య గౌడ కులస్తుల ఇంటింటికీ విగ్రహంతో వెళ్లగా.. గౌడకులస్తులు ప్రత్యేకపూజలు చేశారు. ముత్యంపేట్‌కు చెందిన నర్సయ్య బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. నాలుగు రోజుల పాటు వార్షికోత్సవాలు కొనసాగుతాయని గౌడ సంఘం సభ్యులు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు తరలిన క్రీడాకారులు

పోటీలకు తరలుతున్న క్రీడాకారులు

డిచ్‌పల్లి/ జక్రాన్‌పల్లి, అక్టోబర్ 18 : ఈ నెల 18 నుంచి 20 వరకు వరంగల్‌లో నిర్వహించే 9వ రాష్ట్ర సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు క్రీడాకారులు శుక్రవారం ఉదయం బయల్దేరినట్లు సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి మార్కంటి గంగామోహన్ తెలిపారు. నాలుగు రోజులుగా సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల -సుద్దపల్లిలో క్రీడాకారులకు శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రిన్సిపాల్ నళిని హాజరై పలు సూచనలు చచేశారు. కార్యక్రమంలో సీనియర్, జూనియర్ వైస్ ప్రిన్సిపాళ్లు మైనేని స్వప్న, వనిత, సాఫ్ట్‌బాల్ అకాడమీ కోచ్ మౌనిక, వ్యాయామ ఉపాధ్యాయురాలు శ్రీలత పాల్గొన్నారు. ఈ పోటీలకు జక్రాన్‌పల్లి మండలం తొర్లికొండ పాఠశాలకు చెందిన వనజ (9వ తరగతి), సరిత (8వ తరగతి) ఎంపికకావడంపై హెచ్ఎం, ఎంఈవో శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు.

పాతంగల్‌లో ఇండియన్ బ్యాంక్ ప్రారంభం

పొతంగల్, అక్టోబర్ 18 : మండల కేంద్రంలోని సహకార సంఘం ఎదురుగా ఇండియన్ బ్యాంక్ నూతన బ్రాంచ్‌ను ఫీల్డ్ జనరల్ మేనేజర్ రాజేశ్వర్‌రెడ్డి, కరీంనగర్ జోనల్ మేనేజర్ రాజ్‌కుమార్ శుక్రవారం ప్రారంభించారు. ఈ బ్రాంచ్ ఏర్పాటుతో బ్యాంకుల సంఖ్య 83కు చేరినట్లు వారు తెలిపారు. ఖాతాదారులకు అకౌంట్లను అందజేశారు. కార్యక్రమంలో పొతంగల్ శాఖ మేనేజర్ అరవింద్, నాయకుడు రమేశ్, మాజీ జడ్పీటీసీలు శంకర్ పటేల్, పుప్పాల శంకర్, మాజీ సర్పంచులు శంకర్, విఠల్, గంధపు పవన్, పోల విఠల్, శాంతేశ్వర్ పటేల్, ఎజాజ్‌ఖాన్, ప్రకాశ్‌పటేల్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

- **పోస్టర్ల ఆవిష్కరణ -** ఖలీల్‌వాడి, అక్టోబర్ 18 : ఐద్వా నాలుగో రాష్ట్ర మహాసభల పోస్టర్లను జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అనిత, సుజాత శుక్రవారం ఆవిష్కరించి, మాట్లాడారు. అక్టోబర్ 21, 22, 23వ తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెంలో సభలు నిర్వహించనున్నారని, విజయవంతం చేయాలని కోరారు.
- **ఆలయాలకు భద్రత కల్పించాలి-** సుభాష్‌నగర్, అక్టోబర్ 18 : ఆలయాలకు ప్రభుత్వం పటిష్ట భద్రత కల్పించాలని బ్రాహ్మణ సంక్షేమ వేదిక రాష్ట్ర కార్యవర్గసభ్యుడు రొట్టె యుగేందర్ అన్నారు. నగరంలోని బ్రహ్మపురి పెద్ద రాంమందిరం ఆలయ ప్రాంగణంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రతి జిల్లాకేంద్రంలో బ్రాహ్మణ సంఘ భవనం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. హైదరాబాద్‌తోపాటు తదితర ప్రాంతాల్లో ఆలయాలపై జరిగిన దాడులను ఖండిస్తున్నామన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ శర్మ, ప్రశాంత్ జోషి, రమణశర్మ, రవితేజ తదితరులు పాల్గొన్నారు.
- **గంజ్‌లో మార్కెట్ స్థల పరిశీలన -** ఖలీల్‌వాడి, అక్టోబర్ 18 : నగరంలోని శ్రద్ధానంద్‌గంజ్‌లో కూరగాయల మార్కెట్ వెనుక ఉన్న ఖాళీస్థలాన్ని ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఖాళీ స్థలాన్ని పార్కింగ్ కోసం వినియోగిస్తే కూరగాయల వ్యాపారులు, వినియోగదారులకు ఇబ్బందులు ఉండవని అన్నారు.
- **లక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు సంపూర్ణం-** డిచ్‌పల్లి, అక్టోబర్ 18 : మండలంలోని ఏడో బెటాలియన్‌లో ఉన్న శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం సంపూర్ణమయ్యాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేకపూజలు, హోమాలు, ఏకాంత సేవతో ఉత్సవాలు ముగిశాయి.
- **అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన -** ధర్పల్లి, అక్టోబర్ 18 : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు గోవింద్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎంపీడీవో బాలకృష్ణ శుక్రవారం పరిశీలించారు. వసతుల లేమిపై టీచర్లు, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ధర్పల్లి జీపీ కార్యదర్శి శ్రీనివాస్ ఉన్నారు.
- **ప్రీ రిపబ్లిక్ దినోత్సవానికి ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఎంపిక -** డిచ్‌పల్లి, అక్టోబర్ 18 : వెస్ట్‌జోన్ ముందస్తు ప్రీ రిపబ్లిక్ దినోత్సవం కోసం టీయూలో ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ఎంపిక ప్రక్రియను శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ యాదగిరి హాజరై మాట్లాడారు. వలంటీర్లు జాతీయ సమైక్యతే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టర్ రామకృష్ణ హాజరై ఎత్తు, పరుగు పందెం, పరేడ్‌తోపాతు వివిధ అంశాల్లో నైపుణ్యాల ఆధారంగా ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య రవీందర్‌రెడ్డి, పోగ్రాం అధికారులు డాక్టర్ స్వప్న, డాక్టర్ స్రవంతితో పాటు 12 కళాశాలల నుంచి 75 మంది వలంటీర్లు పాల్గొన్నారు.
- **జీవాలకు టీకాలు -** జక్రాన్‌పల్లి/ రుద్రూర్, అక్టోబర్ 18 : జక్రాన్‌పల్లి మండలం బ్రాహ్మణ్‌పల్లిలో పశువులకు శుక్రవారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. గ్రామంలో నాలుగు రోజుల పాటు టీకాల కార్యక్రమం నిర్వహించి.. 348 గేదెలు, 47 ఆవులకు టీకాలు వేశామని జూనియర్ వెటర్నరీ అధికారిణి శశిరేఖ తెలిపారు. రుద్రూర్ మండలం అక్బర్‌నగర్‌లో పశువైద్యాధికారి సంతోష్ ఆధ్వర్యంలో జీవాలకు టీకాలు వేశారు. 28 ఆవులు, 64 గేదె దూడలకు టీకాలువేసినట్లు తెలిపారు.

పశువులకు టీకాల పంపిణీ

రెంజల్/బాల్కొండ/నవీపేట, అక్టోబర్ 18: రెంజల్ మండలంలోని కందకుర్తి గ్రామంలో గాలికుంటు నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని నీలా విండో చైర్మన్ ఇమ్రాన్‌బేగ్ శుక్రవారం ప్రారంభించారు. గ్రామంలో తెల్లజాతి పశువులు 184, నల్లజాతి పశువులు 267కు టీకాలువేసినట్లు పశువైద్యాధికారి విఠల్ తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ పశువైద్యాధికారి గంగారాజు, సిబ్బంది పాల్గొన్నారు. ఉమ్మడి బాల్కొండ మండలంలో ఆవులు, గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నట్లు వైద్యుడు గౌతంరాజు తెలిపారు. శుక్రవారం ముప్కాల్ మండలంలో 120 పశువులకు టీకాలు వేశామన్నారు. ఈనెల 20న బాల్కొండ మండలంలోని శ్రీరాంపూర్ గ్రామంలోని పశువులకు టీకాలు వేస్తామన్నారు. నవీపేట మండలంలోని మోకన్‌పల్లి గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. నవీపేట పశు వైద్యాధికారి నరేందర్, సిబ్బంది హెస్సేన్, రైతులు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి రమేశ్ బాబు

ఆర్మూర్‌టౌన్, అక్టోబర్18: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేశ్ బాబు అన్నారు. పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో శుక్రవారం పార్టీ ఆర్మూర్ ఏరియా 5వ మహాసభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి హాజరై మాట్లాడారు. మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

బాసర రోడ్డుపై దారి దోపిడీ

నవీపేట, అక్టోబర్ 18: మండలంలోని మిట్టాపూర్ రైల్వేగేటు సమీపంలో బాసర రోడ్డుపై దొంగలు దారి దోపిడీకి పాల్పడ్డారు. ఏఎస్సై మోహన్‌రెడ్డి కథనం ప్రకారం.. మండలంలోని శివతండాకు చెందిన నరేశ్‌కుమార్ శుక్రవారం తెల్లవారు జామున మోటర్ సైకిల్‌పై తన సొంత పనుల నిమిత్తం బాసరకు బయల్దేరాడు. మిట్టాపూర్ రైల్వే గేటు సమీపంలో బాసర రోడ్డుపై బైక్‌తో ముగ్గురు వ్యక్తులు కాపుకాచి ఉన్నారు. నరేశ్‌కుమార్ అక్కడికి చేరగానే రోడ్డుకు అడ్డంగా నిలబడి మోటర్ సైకిల్‌ను ఆపివేసి రోడ్డు పక్కన ఉన్న పొలాల్లోకి తీసుకెళ్లారు. నరేశ్‌ను చితకబాది ఆయన వద్ద ఉన్న రూ.2500 నగదు, సెల్‌ఫోన్, ఇతర వస్తువులను లాక్కొని బైక్‌పై పారి పోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

సంక్షిప్తంగా..

- **ఎల్‌వోసీ అందజేత-** వేల్పూర్, అక్టోబర్18: మండలంలోని మోతె గ్రామానికి చెందిన ఎం.రమణి అనారోగ్యానికి గురై నిమ్స్ దవాఖానలో చేరింది. ఆమెకు చికిత్స కోసం రూ.రెండు లక్షల ఎల్‌వోసీని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి మంజూరు చేయించారు. ఎల్‌వోసీ కాపీని హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.
- **వాలీబాల్ క్రీడాకారుల ఎంపిక -** మోర్తాడ్, అక్టోబర్ 18: కమ్మర్‌పల్లి జోనల్‌స్థాయి వాలీబాల్‌కు క్రీడాకారుల ఎంపిక పోటీలను శుక్రవారం కమ్మర్‌పల్లి ఉన్నతపాఠశాల క్రీడాప్రాంగణంలో నిర్వహించారు. అండర్-17బాలుర, బాలికల జట్లను ఎంపిక చేశారు. ఒక్కో జట్టుకు 15 మందిక్రీడాకారులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో ఆంధ్రయ్య మాట్లాడారు. ఎంపికైన జట్లు శనివారం డీఎస్ఏ గ్రౌండ్‌లో నిర్వహించనున్న టోర్నమెంట్‌లో పాల్గొంటాయని తెలిపారు. ఇన్‌చార్జి హెచ్ఎం లక్ష్మీనర్సయ్య, పీడీ నాగభూషణం తదితరులు ఆధ్వర్యంలో ఎంపిక పోటీలు నిర్వహించారు.
- **మరమ్మతు పనులకు నిధులు-** భీమ్‌గల్, అక్టోబర్ 18: పురాణిపేట్, దేవన్‌పల్లి అంగన్‌వాడీ సెంటర్లలో మైనర్ రిపేర్ల కోసం మండల పరిషత్ సాధారణ నిధుల నుంచి రూ.50 వేల చొప్పున నిధులు మంజూరయ్యాయని ఎంపీడీవో గంగుల సంతోష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం పనుల ఉత్తర్వు కాపీలను ఆయన ఐసీడీఎస్ అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో ఏసీడీపీవోలు జ్ఞానేశ్వరి, స్వర్ణలత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శారద, సీనియర్ అసిస్టెంట్ ప్రిన్స్ పాల్గొన్నారు.
- **చెరువు నీటి నాణ్యత పరిశీలన -** ఆర్మూర్ టౌన్, అక్టోబర్18: పట్టణంలోని పెర్కిట్ చెరువులోని నీటి నాణ్యతను ఫిస్టులిఫెరా సోలారిస్ ప్రైవేట్ కంపెనీ సభ్యులు శుక్రవారం పరిశీలించారని కమిషనర్ రాజు తెలిపారు. నీటి కలుషితాన్ని తెలుసుకుని జీవ చరాలను రక్షించేందుకు నీటి నాణ్యతను పరిశీలించినట్లు తెలిపారు.
- **సిర్నాపల్లిలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు -** ఇందల్వాయి, అక్టోబర్ 18 : మండలంలోని సిర్నాపల్లిలో 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలను శుక్రవారం నిర్వహించారు. అండర్-14, 17 బాలబాలికల విభాగంలో 56 జట్లు పాల్గొన్నాయి.
- **బైక్ దొంగకు జైలు శిక్ష-** నందిపేట్/ఆర్మూర్ టౌన్, అక్టోబర్ 18: నందిపేట్ మండల కేంద్రానికి చెందిన తిమ్మెల పోశెట్టికి చెందిన బైక్‌ను దొంగలించిన కేసులో సిద్దిపేట జిల్లా ఏరుకుడు గ్రామానికి చెందిన గోపాల వంశీ(22) కి ఏడాది సాధారణ జైలు శిక్ష విధిస్తూ ఆర్మూర్ జూనియర్ సివి